# అతుకుల బ్రతుకులు

శ్రీ ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

రవి ఇంటిట్లోకి వచ్చేశాడు. వసంత యేదో మాట్లాడబోయి తడబడుతూ ఆగిపోయింది. రవి వంక ఆశ్చర్యంగా చూస్తూ. రవి కూడా అనుకోకుండా ఒక్కసారిగా వసంత ముఖం లోకి చూసి, తలవంచుకొని గదిలోకి వెళ్ళి పోయాడు. వసంత వంటింట్లోకి వెళ్ళిపోయి అన్నం పెట్టాను రమ్మనమని సుజాతతో కబురు పంపించింది. వచ్చీరాని మాటలతో సుజాత రవి యెదుట నిలబడింది.

వసంతను పదేళ్ళ నుంచి బాగా యెరుగును రవి. వసంత జీవితంలో వస్తూవున్న కష్ట సుఖాల్లో అంతో యింతో రవి కూడ తప్పని సరిగా భాగం పంచుకుంటూనే వున్నాడు. రవి దృష్టి వసంతపట్ల ఒక విధమైన కరుణ జాలి. వసంత భర్త ఆసుపత్రిలో క్షయరోగం వల్లన చనిపోయాడని వార్త వచ్చిననాడు, కడుపుతో వున్న వసంతను యే విధంగా కాపాడాడో అంతా రవికి కళ్ళకు కట్టినట్లు కని పిస్తూ వుంటుంది. తర్వాత తన యింటికి వసంత, కూతురితోసహా యెలా వచ్చిందీ, వాళ్ళిద్దర్నీ చూస్తూ, తన తల్లి తనను పెళ్ళి చేసుకోమని పోరటం, ఆమె మంచంలో ఆ ఆవేదనతోనే చనిపోవటం వక్కొక్కటీ రవికి జ్ఞాపకం వస్తున్నాయి.

భోజనం ముందర చొరవ చేసుకుని "రవీ, నువ్వేమి యెట్లాగో వుంటున్నావు. నాకేమి అర్థం కావటంలేదు. పెద్దదయిన తల్లి మళ్ళీ యెన్నాళ్ళు అంటిపట్టుకుంటుంది చెప్పు. నువ్వు విచారపడితే యేం లాభం. ఏదో మనస్సుకు ధైర్యం తెచ్చుకుని మెలగాలి కాని. మీ అమ్మ యేమనుకుంటూవుండేదో జ్ఞాపకంవుందా..." అంటూ నాలిక కరుచుకుంది వసంత.

రవి వసంతవైపునకు తిరిగాడు. కాని యేమీ సమాధానం చెప్పకుండానే వక్క క్షణం చూసి లేచి వెళ్ళిపోయాడు.

సుజాత రవి వెంట వుంటూవుంటుంది. రవి యింటికి రావటం క్షణం ఆలస్యమైనాసరే, మామ యేడీ అంటూ సగం సగం అక్షరాలతో వాక్యాన్ని పూర్తిచేస్తుంది. తన వళ్ళో కూర్చో పెట్టుకుని రవి, గులాబిపూలు సుజాత తల్లో పెట్టుతూవుంటే, గది తలుపుచాటున నుంచి వసంత చూస్తూ, లోపలికి వెళ్ళి కడుపారా యేడ్చేది. కాని తన యేడుపు, క్షోభ రవికి తెలియకూడదని రవి దగ్గరకు వచ్చే టప్పుడుమాత్రం చిరునవ్వుతో వస్తూవుండేది.

ఎంత క్రుంగిపోయివున్నా సరే రవితో మాట్లాడుతున్నంతసేపు యేదో తనకు తెలియని సుఖాన్ని అనుభవించేది వసంత. వసంతకు రవిని రవి అంటూ పిలవటం మొదటినుంచి అలవాటే. కాని యిప్పుడిప్పుడే రవి అని పిలవటం వసంతకు యేదోగా అనిపిస్తోంది. అది నగకు కంటె రవి అంతరంగిక విషయాల్లో వసంత చూపిస్తున్న శ్రద్ధకు రవికి ఆశ్చర్యంగానే వుంది.

సుజాతక్రమక్రమంగా "మామయ్యా! నేను కూడ బజారు వస్తాను" అంటూ మారాము చెయ్యటం మొదలుపెట్టింది. రవి సుజాతను బజారు వెంట తీసుకుపోతూవుంటే, "మేనకోడల్ని వెంటపెట్టుకుని వెళుతున్నారు బాగానే వుంది" అని యేదో వికటంగా అనటం చాలా కటువనిపించింది రవికి. నిజానికి వసంతకు, రవికివుండే బంధుత్వము యేమిటో చాలా మందికి తెలియదు. రవికి గాని, వసంతకు గాని మా విషయము విప్పి చెప్పే అవసరముగాని, సావకాశముగాని లేకపోయింది. ఎప్పుడైనా, యెవరైనా మీ తమ్ముడు యింకా యింటికి రాలేదే అని వసంతను అడిగేటట్లయితే, వసంత గుండెల్లో శల్యం పదునుగా త్రిప్పినట్లయ్యేది.

ఆ నాడు రాత్రి తొమ్మిదిన్నర దాటిన తర్వాత రవి యింటికి వచ్చాడు. అప్పటికి సుజాత గాఢనిద్రలో వుంది. వోరవాకిలిగా వేసివున్న తలుపుదగ్గర కునుకుతీస్తూ వసంత కూర్చొని వుంది. రవి మెల్లగా తలుపు తెరిచి సూటిగా గదిలోకి వెళ్ళి పడుకున్నాడు. వసంత కునుకుపాటు పడుతూ పదిన్నరదాకా అట్లాగే వుండిపోయింది హఠాత్తుగా మెలకువ వచ్చి గదివైపుకు చూసింది. మంచంమీద ప్రశాంతంగా పడుకునివున్న రవిని చూసి ముగ్ధురాలయిపోయింది వసంత. అట్లాగే చూస్తూ నిలబడిపోయింది క్షణంసేపు. రెండుసార్లు పిలిచినా రవి పలకలేదు. కొంచెం దగ్గరకు వెళ్ళింది. రవి ప్రక్కలో మెసులుతున్నాడు. వసంత త్రుళ్ళిపడి ఆ గదిలోంచి వెళ్ళిపోయింది.

వసంతకు తన జీవితగమనాన్ని తాను అను కుంటున్నట్లు సాగించలేక పోతానేమోనన్న భయం యిప్పుడిప్పుడే కలుగుతోంది. ఆ నాడు తన భర్త పోయినట్లు తెలిసినప్పుడు ఆమెకు అంత పెద్ద దెబ్బగా పరిగణించలేదు. తన భర్త యెప్పుడో వక్కప్పుడు తన కళ్ళయెదుటే కళ్ళు మూసేస్తాడని వసంతకు బాగా తెలుసు. ఆసుపత్రిలో చేరినప్పటినుంచి తన భర్త జీవిస్తాడనే ఆశ పోతేపోయింది. దానిని డాక్టర్లు ధృవపరిచారు కూడ. ఇక వసంతకు తన జీవితంలో మిగిలిన సుఖం అల్లా తనకు కలగబోయే సంతానమే అని గట్టిగా తెలుసుకున్నది. తన ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తున్నప్పటికీ, తన భర్త ఆరోగ్య విషయంలో అంత శ్రద్ధ వహించలేకపోయానేమో అనే ఒక బాధ ఆమెను అప్పుడప్పుడూ కలుగుతూ వచ్చేది. కాని తన చేతుల్లోంచి జారిపోయింది. ఆసుపత్రినుంచి వసంత బైటకు వస్తున్నప్పుడు, తన భర్త ఆయాసంగా మంచంమీదనుంచి లేవబోవటం, నర్సు వారించటం వసంత మరువలేని దృశ్యాలు. వసంత రెండు చేతుల్తో భర్తకు నమస్కరించి ఆసుపత్రి గది బైటకు వచ్చి బావురుమనటం, డాక్టరు అక్కడ నిలవలేక వెళ్ళిపోవటం, నర్సు యెందువల్లనో కళ్లు తుడుచుకుని వెళ్ళిపోవటం వసంత మరువలేదు. ఆనాడే ఆఖరి చూపని వసంత మనస్సులో అనుకుంది. కాని ఆమెకు ఒక్క కోరిక మాత్రం లేకపోలేదు—కన్న సంతానాన్ని భర్తకు చూపిద్దామని. ఒక్కసారి గట్టిగా యేడ్చి తన హృదయవేదన తగ్గించుకుందామని. తన మనస్సులో వున్నటువంటి కోర్కెలు యేవేవో ఆఖరిసారిగా భర్తతో చెప్పాలని అనుకుంది. కాని వసంతకు ఆ అవకాశము దొరకనే దొరకలేదు.

ఆ నాడు సాయంత్రం పడుతోంది. ఆసుపత్రి నుంచి ఒకతను గబగబ వచ్చి యేదో యింట్లో చెప్పిపోయాడు. అంతే! తర్వాత, ఆసుపత్రి నుంచి మళ్ళీ యేవిధమైన కబురు రాలేదు. పురిటి పన్నెండురోజులు పోయిన తర్వాత, భర్త స్వర్గస్థుడయ్యాడని వసంతకు నెమ్మదిమీద తెలియచేశారు. ఒక్కసారిగా పసిపిల్లను వళ్ళో పెట్టుకుని పెద్దపెట్టున యేడ్చింది. వసంత గుండెమీద నిప్పుల కుంపటిలాగ నిలబడిపోయిన భర్త అస్తిత్వము ఆ యేడుపుతో పోయింది. క్రమక్రమంగా వసంత ఒంటరిదై పోయింది. చివరకు తన సంతానం తప్ప తన

వాళ్ళని చెప్పుకునేవాళ్ళు యెవ్వరూ లేక పోయారు. చివరకు రవి తల్లే శరణ్యం అయింది. రవి తల్లి పిలుస్తుంటే కాదనటానికి గల కారణాలు వసంతకు యేమీ కనిపించ లేదు. పైగా తాను వంటరిగా నిర్వహించుకో గల సాహసం వుందని తనకు నమ్మకం లేదు. కాలగమనంతో రవికూడా వంటరిగా అయి పోయాడు. ఇక తన బాధ్యత తెలుసుకోవల సిన అవసరము కలిగింది రవికి. తన బాధ్యత యేవిధంగా నిర్వర్తించుకోవాలో రవికి అర్థం కావటం లేదు.

రోజులు గడుస్తున్నకొద్దీ వసంతలో రవి పట్ల మార్పు బాగా కనిపిస్తోంది. రవి సమాధానాలు వసంతకు కొంతవరకు క్రొత్తగానే కనిపిస్తున్నాయి. అదివరకు వున్నంత చనువుగా రవి వసంతతో మాట్లాడకపోవటం, తానేదో తన గొడవలో వుంటున్నట్లు రవి ప్రవర్తించటం వసంత మనస్సుకు బాగా బాధగానే వుంది. వసంత తన మనస్సులో వున్న మాట చెప్పాలని తాపత్రయపడుతున్నట్లు కనిపిస్తోంది. కాని యేమి చెప్పాలో అర్థంకావటం లేదు. రవి ఒక్కొక్కప్పుడు యింటికి కూడా రావటంలేదు. సుజాత వకటి రెండుసార్లు "మామయ్య యివ్వాళ భోజనానికి యింటికి రాలేదే" అని అడిగితే వెతుక్కోకుండా వచ్చిన సమాధానంతో సుజాతను తృప్తిపరిచానను కునేవాడు రవి. వసంత గట్టిగా అడిగిన ప్రశ్న లకు మౌనమే సమాధానమని వూరుకునేవాడు రవి. రోజు రోజుకూ రవిపట్ల వసంత శ్రద్ధ హెచ్చిపోతోంది.

రవి బజారునుంచి యింట్లోకి వస్తూ, "సుజాతకు గౌను తెచ్చాను" అన్నాడు వసంత వైపు చూస్తూ.

"రవీ" అంటూ గదిలోకి వెళ్ళబోతున్న రవిని ఆపింది వసంత. రవి నిలబడిపోయాడు. వసంత కూడా క్షణంసేపు యేమి మాట్లాడ లేదు.


"నేను యీ వూరు వదిలిపెట్టి పట్నం వెళ్దామనుకుంటున్నాను" అన్నాడు రవి.

వసంత హృదయముమీద కొట్టినట్లయింది. అనుకోకుండా "మేము వస్తాము పట్నము" అంది వసంత.

"అవును మామయ్యా!" అంటూ సుజాత వెంటపడింది.

రవి యేమి మాట్లాడలేకపోయాడు. సుజాతను తీసుకుని గదిలోకి వెళ్ళిపోయాడు. రోజులు గడుస్తున్నకొద్దీ ముగ్గురిలోను మార్పు వస్తూవుంది.

"అమ్మాయి పుట్టినరోజు రేపే. సుజాతకు ఆరు గజాల చీర సరిపోతుంది!" అన్నది వసంత.



రవి ప్రవర్తన సుజాతకు సిగ్గును తెచ్చిపెట్టింది

నేను తెచ్చిందీ అంతేలే అంటూ చీరను సుజాతకు అందిచ్చాడు రవి.

"చాలా బాగుంది, మామయ్యా!" అంటూ ఒక్క పెట్టున రవి చేతిలోంచి లాక్కుంది సుజాత.

రవి అదోరకంగా సుజాతవంక చూశాడు. సుజాత పమిట సవరించుకుంటూ తల వంచు కుని గదిలోకి వెళ్ళిపోయింది. సుజాత ఆ క్రొత్త చీర కట్టుకుంటుండగా చూద్దామని రవి చాలాసేపటిదాకా బైటకు పోలేదు.

"క్రొత్త చీర కట్టుకున్నావు. మామయ్యకు నమస్కారం చేసిరా అమ్మ!" అంటూ వసంత, సుజాత తల నిమిరింది.

సుజాత తల వంచుకుని రవి ముందర నిల బడింది. సుజాత తల యెత్తటం లేదు. రవి సుజాతను పలకరించటం లేదు. సుజాతకు రవి ప్రవేశ పెట్టిన సిగ్గు తప్ప, సహజంగా రవితో మాట్లాడటంలో సిగ్గేమి లేదు. రవి ప్రవర్తన చూసేటప్పటికి తన వయస్సునుబట్టి సిగ్గుపడాలేమో ననిపిస్తోంది సుజాతకు.

## మంచి జోక్

కొత్తగా కొట్టు పెట్టి వ్యాపారం సాగించటానికి మంచి జోస్యం కోసం ఎదురుచూస్తున్నాడొక వర్తకుడు. ఒక ఆసామీ కొట్లోకి వచ్చాడు. అతని ముందు 'వ్యాపారం బాగా సాగుతోన్నట్లు కనపరచాలనే వుద్దేశ్యంతో ఆ వర్తకుడు టెలిఫోన్‌లో ఎవరితోనో మాట్లాడి నట్లు నటించి తిరిగి ఫోన్ పెట్టేసి వచ్చిన ఆసామీతో యిలా అన్నాడు:

"మీకు ఏం కావాలి?"

కొంచెంసేపు ఆలోచించి వచ్చిన అతను అన్నాడు:

"మీరేమీ అనుకోకుండా వుంటే మీ ఫోన్‌కు కనెక్షన్ యిద్దామని—"

"అమ్మాయి సుజాతీ...." అంటూ పిలుపు వచ్చింది వసంత దగ్గరనుంచి—సుజాత వెంటనే రవి కాళ్ళనుండుకు వంగింది.

"సుజాతా" అంటూ గట్టిగా రెండు చేతులు పట్టుకుని రవి, సుజాత ముఖంలోకి గట్టిగా చూశాడు. సుజాత పక్కున నవ్వింది, "వదిలి పెట్టు మామయ్యా! అంటూ. చప్పున రెండు చేతులు వదిలేశాడు.

తన పెళ్ళి విషయంలో యే విధమైన నిర్ణయము యింతవరకు చెయ్యనివాడు, ఒక నిర్ణయానికి వద్దామని త్వరపడుతున్నాడు రవి. సుజాతను ఆనాటినుంచి యింకో రకపు దృష్టితో చూడటం మొదలుపెట్టాడు. రవి కనిపించినప్పుడల్లా, సుజాత తప్పించుకుని తిరగటం మొదలుపెట్టింది.

ఆ సాయంత్రము గదిలో యెవరూ లేరనుకుని సుజాత లోపలికి వెళ్ళి ఘడియ పెట్టుకుంది. కాని చప్పున లోపల వున్న రవిని చూసి కెవ్వుమని కేక పెట్టింది. సుజాత తలుపు దగ్గరకు పరుగెత్తుకుంటూ వస్తూ. రవి గబగబ లేచి తలుపు దగ్గరకు వచ్చాడు, సుజాత తలుపు తెరిచేటప్పటికి.

వసంత ప్రత్యక్షమయింది ఎదురుగా.

వసంత అదోవిధంగా రవి ముఖంలోకి చూడటం యిదే మొదటిసారి. సుజాతను ఒక్క లాగు లాగి గబగబ సావిట్లోకి గుంజుకుంటూ పోయింది యేమేమో సాధిస్తూను. రవి ప్రాణం చివుక్కుమంది.

ఏ మాటవలన సావిట్లోకి వచ్చాడోగాని "యీ విషయంలో సుజాతను అనాలసిన పనేమీ లేదు" రవి గట్టిగా చూశాడు వసంతివైపు.

వసంత యీ మాట వినిపించుకోకుండానే, సుజాతను నిందించటం మొదలుపెట్టింది. రవి నిష్ఫలంగా రెండు మూడుసార్లు ప్రయత్నించాడు వసంతను వారించటానికి. సుజాతకు అప్పటినుంచి వసంతంటే ఒక విధమైన భయం యేర్పడిపోయింది. రవి అంటే ఒక విధమైన సిగ్గు కూడా ప్రవేశించింది.

వసంత కుర్చీలో కూర్చుని సుజాతకు జడ వేస్తోంది. తలుపు తీసుకుని రవి ప్రవేశించాడు. చటుక్కున వసంత కుర్చీలోంచి లేచింది. సుజాత మెల్లిగా క్రిందపడ్డ పూలు యేరుకుని పళ్ళెంలో పెట్టుకుంటోంది. రవి అక్కడే నిలబడి పోయాడు.

వసంత, తానే ముందు కల్పించుకుని "నువ్వేమో యింట్లో క్షణం వుండటంలేదు. నీతో కొంచెం మాట్లాడుదామన్నా తీరిక కనిపించటంలేదు...." అంటూ ప్రారంభించింది.

"అవును నాకు పనుల వత్తిడి యెక్కువ అయిన మాట నిజమే. అయినా నువ్వేదో ముఖ్యంగా మాట్లాడా లనుకుంటే నేను ఆ మాత్రం తీరిక చేసుకోలేక పోయేవాడినా?" అంటూ రవి యేమిటంటూ ప్రశ్నార్థకంగా వసంత ముఖంలోకి చూశాడు.

"ఆ....ఏం లేదు. ఈ వచ్చే మాఘమాసంలో నైనా అమ్మాయి పెళ్ళి చెయ్యా లనుకుంటున్నాను...." వసంత చెప్పుతూనే వుంది.

సుజాత మెల్లిగా అక్కడినుంచి తప్పుకుంది.

"....అందువలన యెవరైనా సంబంధము చూడాలని...." అని అన్నదో లేదో రవి చేతిలో పుస్తకము జారి క్రిందపడింది. విస్మయంగా రవి వక్కసారి వసంతవైపు చూశాడు.

వసంతకు అర్థమయినట్లు రవి కూడా గ్రహించాడు. రవి అక్కడినుంచి చివాలున గదిలోకి వెళ్ళిపోయాడు. వసంత, సుజాత దగ్గరకు వెళ్ళింది.

"అమ్మాయీ! మనమా కట్నాలు పెట్టలేము. నాన్న లేడు, నువ్వు కొత్త కాపురానికి వెళ్ళి సుఖంగా వుంటూవుంటే చూసి సంతోషిద్దామని నా కోరిక. భగవంతుడు యెట్లా వ్రాసి పెట్టాడో...." అంటూ కంట తడి పెట్టింది వసంత.

సుజాత నిక్కముఖం చేసుకుని తల్లివంక చూస్తూ "అమ్మా!" అంటూ వళ్ళోకి వరిగింది.

రవి గదిలోంచి వస్తూనే వంకెన వుత్తరీయము మెడకు చుట్టుకుని గబగబ వాకిట్లోకి నడిచాడు.

వసంత, సుజాత విస్మయంగా చూస్తూ నిలబడి పోయారు. రవి కళ్ళల్లో క్రొత్త కోక కట్టుకుని నవయవ్వనతో మెరిసిపోతున్న సుజాత మెదులుతోంది. రవికి ఒక్కొక్కటే జ్ఞాపకం వస్తున్నాయి. సుజాతను పుట్టినప్పటి నుంచి యెరుగును రవి. సుజాతను తన వళ్ళో కూర్చో పెట్టుకుని క్రొత్త గౌను తొడుగుతున్న దృశ్యము రవిని పులకరింప చేసింది. తన చేతుల్లో తాను సుజాతకు బొమ్మలు, గౌను, పరికిణీ, వల్లె. చీరలు ఇవ్వటం ఒక్కొక్కటే గుర్తొస్తున్నాయి. సుజాత యిప్పుడున్నంత అందంగా అదివరకు యెన్నడూ కూడా రవికి కనిపించలేదు. ఈనాడు తన హృదయము సుజాత హృదయానికి అతి సన్నిహితము అయింది. ఈనాడు సుజాతమీద కలుగుతున్న ప్రేమకు ప్రత్యేక అర్థము వుంది. తన జీవితపు అర్థము సుజాత జీవితములో ప్రతిబింబిస్తుంది. తన కోర్కెను సాహసించి వసంతను అడిగేద్దామనుకున్నాడు. కాని ధైర్యం చాలటం లేదు. తాను వసంత దృష్టిలో యెలా కనిపించాడో స్ఫురణకురాగానే అతను అనేక ఆలోచనల్లో పడిపోయాడు. ఒకసారి స్పష్టంగా వసంతతో చెప్పేద్దామని బయల్దేరాడు కూడా. కాని తాను ఆ విషయాన్ని వసంత ముందర విప్పి చెప్పకూడ దనుకున్నాడు. వసంతకూ, తనకు గల సంబంధము ఏమిటో రవికి యీనాటికీ అర్థం కావటం లేదు. కాని సుజాత తన హృదయానికి అతి సన్నిహితం అయిపోవటం వసంత దూరమైపోవటం రవికి చాలా ఆశ్చర్యంగానే వుంది. రవి వుద్రేకంలో యేం చేసినా తన జీవితమంతా బాధపడేవాడే. అయితే, వసంత వుద్రేకంలో యేం చేసినా తన జీవితం అంతా అనుశాంతిని అనుభవించేది. ఎవరి మనస్సులో కోర్కెలు వాళ్ళ మనస్సులోనే అణగిపోయినాయి. మళ్ళీ ఈనాడు యింకో కోర్కె కలిగింది. తన కోర్కె దృష్టిలో సుజాత అతి సన్నిహితం అయిపోయింది. వసంతకు రవిమీద అదివరకున్న

దృష్టి లేదు. తనను రవి అర్థం చేసుకోలేదే అనే ఆవేదన వసంతను బాగా పీడిస్తోంది. రవి మీద ద్వేషము, హేయభావము హెచ్చిపోయింది. తాను అనేక విధాల తన మనస్సును రవికి చెప్పుదామని ప్రయత్నించి విఫలురాలై పోయింది. రవి ఒకప్పుడు గ్రహించినా కూడా వసంతను తిరస్కరించటమే జరిగింది. వసంత కల్లా యీనాడు రవిని సాధించటమే. అంతకంటె వేరే ఉద్దేశం లేదు. సుజాతమీద రవికి కలిగిన అభిప్రాయమూ వసంత పూర్తిగా అర్థం చేసుకున్నది. అందువలన తన కసి తన కూతురిద్వారా తీర్చుకోవాలని వసంత పట్టుదల. రవి యేం చేసినా పాపం మాత్రం సుజాతదే. అది ఆమెకు తెలుసు. కాని అప్పటికే లేని కోర్కెలు—కాని ఆపుకొంది. అందుకనే యీ సాధింపు, పగ.

రోజురోజుకు సుజాత, రవి మధ్య సంఘర్షణ పెట్టటానికి ప్రయత్నం చెయ్యటమే వసంత పని. సుజాత అమాయకురాలు; మామయ్య అంటే ప్రాణం విడుస్తుంది. రవి నిస్సహాయుడు; పరిస్థితుల ఆవరణలో చిక్కుకు పోవాల్సిందే. ఎప్పటికైనా యీ విషయంలో సాహసించినా సుజాత నెగ్గుతుందనే నమ్మకం రవికి లేదు. పైగా తనకు తీరని మచ్చ కూడ కలుగుతుంది. ఆలోచన తెగక సతమతమయిపోతున్నాడు. ఒకమూల వసంత, తన కూతురికి సంబంధాలు వెతుకుతూనే వుంది.

ఇవన్నింటిని అర్థం చేసుకున్న సుజాతకు రవితో తనకు పెళ్ళి కాదని ఒక విధమైన అధైర్యము యేర్పడిపోయింది. కాని తల్లిని అడిగే ధైర్యం లేదు. రోజురోజుకు మనస్సులో అనేక ఆలోచనలు చెలరేగుతున్నాయి సుజాతకు.

రవికి పూర్తిగా అర్థమయిపోయింది వసంత మనస్తత్వము. ఆనాడు సుజాత, వసంత యేదో ఘర్షణగా మాట్లాడుకుంటుంటే, రవివచ్చి "నేను యీ సాయంత్రమే పట్నం వెళుతున్నాను" అని ముభావంగా ఊరుకున్నాడు.

"మేముకూడ ఈ సాయంత్రమే లలితమ్మగారింటికి వెళుతున్నాము. ఆమె వరుణ్ణి వెతికి పెట్టింది అమ్మాయికి" అన్నది వసంత, రవి వైపు చూస్తూ అతి నిబ్బరంగా.

సుజాతకు ఆ క్రొత్త యిల్లు అంతా అయోమయంగా వుంది. సుజాత ప్రవర్తన చూస్తూ వసంత కోప్పడుతూ వచ్చింది.

"ఏమమ్మా! మీ అమ్మాయి యేదో విచారంగా వుంటుం దెందుకు ఎప్పుడూను" వుండబట్టలేక లలితమ్మ వసంతను అడిగింది.

"మొదటినుంచి ఆ వూరు కదిలి యెక్కడికి వెళ్ళలేదమ్మా. క్రొత్త వూరు వచ్చేటప్పటికి యేదో అట్లా వుంది" కాని... వసంత తడుముకోకుండా యిచ్చిన సమాధానికి సుజాత ముఖం చిటచిట లాడించింది.

## అనుమానం


★

మైకం తొలగి కోలుకొంటున్న భర్త మరీ ప్రేమగా మాట్లాడ్డం చూచి భార్య నర్సుతో యిలా అంది:

"మా పెళ్ళయిన కొత్తలో తప్ప ఆయన యిలా మాట్లాడటం నే నెరుగను. ఇంతకీ ఆ మందు ఎక్కడ సంపాదించారు?"

తన మామయ్య మాట చెప్పేద్దామనుకొంది సుజాత. కాని తల్లివైపు చూసేటప్పటికి తన అభిప్రాయము మార్చుకోవటం తప్పినది కాదు.

వసంత ఒకమూల తన కుమార్తె పెళ్ళి విషయంలో చెయ్యవలసిన ప్రయత్నాలన్నీ చేస్తూనే వచ్చింది. పెళ్ళిచూపుల రోజు కూడ వచ్చేసింది. ఆ క్రొత్త చీర కట్టుకుని మల్లెపూల జడ వేసుకుని సావిట్లోకి వెళుతూవుంటే మామయ్యకు నమస్కారం పెట్టటానికి వెళుతున్నట్లనిపించి వులిక్కిపడింది సుజాత. ఎదురుగ వరసలో వరుడు ఆదుర్దాగా చూస్తున్నాడు. సుజాత తలెత్తి నిశ్చలంగా ఆ వరుణ్ణి చూసింది. అతని మూర్తిలో రవి తాండవమాడిపోయాడు. వసంత ఆ దృశ్యము చూసి మురిసిపోయింది. కాని క్షణంలో ఆమె ముఖంలో విపరీతమైన మార్పు కూడా కనిపించింది.




రెండాకులూ ఒక పువ్వూ

చిత్రకారుడు: శ్రీ [illegible] చిరంజీవి


# కోతి మార్కు నల్ల పళ్ళపొడి

స్థాపితము 1911




హైద్రాబాద్ బ్రాంచి : సుల్తాన్ బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు
ఎదురుగా హైదరాబాద్, (దక్కన్).

# బహిష్టు ఆగినదా?




ఎంతకాలంనుంచి ఏ కారణంవల్ల నిలిచిపోయిన బహిష్టు నైనను దేవీపిల్సు తిరిగి అపాయంలేకుండ సక్రమపరచును. ఇండియా గవర్నమెంటు (సి డి ఎల్/688) సెంట్రల్ డ్రగ్సు లేబొరేటరీ క్రింద రిజిస్టరు చేయబడినది. ఇది గ్యారంటీ ఔషధము. అనేక యోగ్యతాపత్రములు కలవు. నకలి మందులు వాడి మోసపోవద్దు. సాధారణ కేసులకు ఖరీదు రు. 8-8-0. నెలలుగా నిలిచిపోయిన కేసులకు రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకం.

# సంతాన నిగ్రహం




స్పెక్ పిల్సు రిజిష్టర్డు నెం. 266, గ్యారంటి ఔషధము. 12 రోజులు సేవించిన 6 సంవత్సరాల వరకు శాశ్వతంగా గర్భము కలుగదు. మామూలుగా బహిష్టుకు భంగం కలిగించదు. ఇతర నకలి మందులు వాడి మోసపోవద్దు. అనేక యోగ్యతాపత్రములు కలవు. ఖరీదు రు. 12/-లు. వి. పి. పి. వేరు.

**SEENU & Co., P. B. No. 1638 ( B ) Madras-1.**

బ్రాంచీలు : సింగపూరు, కౌలాలంపూర్, ఏజంట్సు : సిలోన్, బెంగుళూరు.
ప్రాతినిధ్యంలేని చోటులలో ఏజంట్లు కావలెను.

ప్రతి పట్టణములలోను స్టాకిస్టులు కావలెను


ఇక పెళ్లి ముహూర్తం ఒకటే అంటూ నిశ్చయం చెయ్యటం వరకు వచ్చింది.

పెళ్లి చూపులు అయిన నాటినుంచి సుజాతలో వస్తున్న మార్పును చూస్తూవుంటే, వసంతకు భయంగా వుంది. మాకన్నాడు సుజాతకు జ్వరం కూడ ప్రారంభమయింది. వసంతకు కాళ్లు చేతులు నిలవటం లేదు. ఈ సమయంలో సుజాతను యేమనీ ప్రయోజనం లేదు. జ్వరం హెచ్చిపోతోంది రోజు రోజుకు. వసంత ఆదుర్దా కూడా హెచ్చిపోతోంది. ఆ హెచ్చుగా వున్న జ్వరంలో "అమ్మా, మామయ్య యెప్పుడు వస్తాడని?" అంటూ కలవరింత కూడా మొదలు పెట్టింది. అక్కడివాళ్లు చాలామంది అడిగారు మామయ్య యెవరూ అంటూ. వసంత తప్పనిసరిగా సమాధానం యివ్వాలసి వచ్చింది. క్రమ క్రమంగా సుజాతకు దగ్గు కూడా ప్రారంభ మయింది. వసంతకు గుండెమీద కొట్టినట్లయింది. జ్వరంలోనే దగ్గు కూడా తీవ్రరూపం దాల్చింది. వసంత క్రుంగిపోతోంది. అటు జ్వరం తగ్గటం లేదు. ఇటు దగ్గులోను సుగుణం కనిపించటం లేదు. డాక్టర్లు పరీక్ష చేసి "ప్రమాదం యేమీ లేదు. కాని తొందరగా యీ స్థితిలో నే పెద్ద ఆసుపత్రికి తీసుకు వెళ్లితే మంచిది" అన్నారు.

వసంతకు అర్థంకాక యేం జబ్బు అని ఆదుర్దాగా అడిగింది డాక్టర్లను.

క్షయ ప్రారంభదశ అన్నాడు డాక్టరు.

"అమ్మాయి...." అంటూ హఠాత్తుగా కూలబడిపోయింది వసంత.

రవికి టెలిగ్రాం యిచ్చారు. వసంత హఠాత్తుగా చనిపోయిందని, సుజాతకు జబ్బుగా వుందని.

రవి టెలిగ్రాం చూడటంతోనే ఆ బండికే బయలు దేరి వచ్చేశాడు సుజాత దగ్గరకు.

"మామయ్యా!" అంటూ పసిపిల్ల యేడ్చినట్లు యేడ్చింది సుజాత.

"సుజాతా, నీకేం భయం లేదులే. నేను వున్నాగా" అంటూ ఆ సాయంత్రం బండికే మదనపల్లి తీసుకు వెళ్లాడు రవి సుజాతను. ★